


హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

# గడియ

**మూలవాక్యము:- మత్త 26:40**
ఆయన మరల శిష్యుల యొద్దకు వచ్చి, వారు నిద్రించుట చూచి ఒక గడియయైనను నాతో కూడ మేల్కొనియుండలేరా?
**మార్కు 14:37** మరల ఆయన వచ్చి వారు నిద్రించుచుండుట చూచి సీమోను, నీవు నిద్రించుచున్నావా? ఒక్క గడియయైనను మేలుకొని యుండలేవా?

యేసయ్య తను ఈ భూమి పైన సేవ చేసిన దినములలో తన శిష్యులకు అన్ని ఇచ్చారు. ఎప్పుడు కూడా వారి యొద్ద నుండి తిరిగి ప్రతిఫలం ఏదీ ఆశించలేదు. అయితే ఒకే ఒక సందర్భములో ఒలీవల కొండపై, గెత్సెమనె చోటున కలవరపడుతూ, వేదన పడుతూ యేసయ్య ప్రార్థిస్తున్నాడు. ఆ ఒక్క సందర్భములో మాత్రమే నా కొరకు ఒక గడియ మేల్కొని ప్రార్థించమని కోరాడు. అయితే వారు అలసిపోయి నిద్రపోయారు. యేసయ్య అడిగిన ఆ ఒక్క కోరిక శిష్యులు తీర్చలేకపోయారు.

మన జీవితంలో యేసయ్య మనకు అన్ని ఇచ్చారు. మనలను ఆయన కోరుతున్నది ఒకటే ఆయన సువార్త సర్వసృష్టికి ప్రకటించాలని ఆయన ప్రేమ సర్వలోకాని చూపించమని మాత్రమే కోరుతున్నారు. పరిశుద్ధ గ్రంథంలో చెప్పబడిన కొన్ని ప్రత్యేకమైన గడియల గురించి ధ్యానము చేసుకుందాం.

**1. ప్రవక్తయైన అన్న దేవునిని కొనియాడిన గడియ:- లూకా 2:38**
ఆమె కూడ ఆ గడియలోనే లోపలికి వచ్చి దేవుని కొనియాడి, యెరూషలేములో విమోచన కొరకు కనిపెట్టుచున్న వారందరితో ఆయనను గూర్చి మాటలాడుచుండెను.

**2. యేసయ్య అనేక మంది రోగులను స్వస్థపరచిన గడియ:- లూకా 7:21**
ఆ గడియలోనే ఆయన రోగములును, బాధలును, అపవిత్రాత్మలును గల అనేకులను స్వస్థపరచి, చాలా మంది గ్రుడ్డివారికి చూపు దయ చేసెను.

**3. యేసయ్య శతాధిపతి దాసుని స్వస్థపరచిన గడియ:- మత్త 8:13**
అంతట యేసు ఇక వెళ్లుము; నీవు విశ్వసించిన ప్రకారము నీకు అవును గాకని శతాధిపతితో చెప్పెను. ఆ గడియలోనే అతని దాసుడు స్వస్థత నొందెను.

**4. యేసయ్య కనాను స్త్రీ కుమార్తెను స్వస్థపరచిన గడియ:- మత్త 15:28**
అందుకు యేసు- అమ్మా, నీ విశ్వాసము గొప్పది; నీవు కోరినట్టే నీకు అవును గాక అని ఆమెతో చెప్పెను. ఆగడియలోనే ఆమె కుమార్తె స్వస్థత నొందెను.

**5. యేసయ్య పరిశుద్ధాత్మ యందు ఆనందించిన గడియ:–లూకా 10:21**
ఆ గడియలోనే యేసు పరిశుద్ధాత్మ యందు బహుగా ఆనందించి– తండ్రీ, ఆకాశమునకును భూమికిని ప్రభువా, నీవు జ్ఞానులకును వివేకులకును ఈ సంగతులను మరుగు చేసి పసి బాలురకు బయలు పరచినావని నిన్ను స్తుతించుచున్నాను. అవును తండ్రీ, ఆలాగు నీ దృష్టికి అనుకూలమాయెను.

**6. హేరోదు నిన్ను చంపగోరుచున్నాడని పరిసయ్యులు యేసయ్యను హెచ్చరించిన గడియ:–లూకా 13:31**
ఆ గడియలోనే కొందరు పరిసయ్యులు వచ్చి నీవిక్కడ నుండి బయలుదేరి పొమ్ము; హేరోదు నిన్ను చంపగోరుచున్నాడని ఆయనతో చెప్పగా

**7. యేసయ్యను బలాత్కారముగా పట్టుకొన చూచిన గడియ:– లూకా 20:19**
ప్రధానయాజకులును శాస్త్రులును తమ్మును గూర్చి ఈ ఉపమానము ఆయన చెప్పెనని గ్రహించి, ఆ గడియలోనే ఆయనను బలాత్కారముగా పట్టుకొన సమయము చూచిరి గాని జనులకు భయపడిరి.

**8. యేసయ్య యెరూషలేమునకు తిరిగి వెళ్లిన గడియ:– లూకా 24:33**
ఆ గడియలేనే వారు లేచి, యెరూషలేమునకు తిరిగి వెళ్లగా, పదునొకొండుగురు శిష్యులును వారితో కూడ ఉన్న వారును కూడి వచ్చి

**9. యేసయ్య శిష్యులతో కలిసి చివరి పస్కాను ఆచరించిన గడియ:– లూకా 22:12,13**
అతడు సామాగ్రి గల యొక గొప్ప మేడగది మీకు చూపించును; అక్కడ సిద్ధపరచుడని వారితో చెప్పెను. వారు వెళ్లి ఆయన తమతో చెప్పినట్టు కనుగొని పస్కాను సిద్ధపరచిరి.

**10. తండ్రిని గూర్చి స్పష్టముగా తెలియజెప్పు గడియ:– యోహా 16:25**
ఈ సంగతులు గూఢార్థముగా మీతో చెప్పితిని; అయితే నేనిక యెన్నడును గూఢార్థముగా మీతో మాటలాడక తండ్రిని గూర్చి మీకు స్పష్టముగా తెలియజెప్పు గడియ వచ్చుచున్నది.

**11. యేసయ్య పట్టబడే గడియ:– యోహా 7:30**
అందుకు వారాయనను పట్టుకొన యత్నము చేసిరి గాని ఆయన గడియ యింకను రాలేదు గనుక ఎవడును ఆయనను పట్టుకొనలేదు.

**యోహా 8:20** ఆయన దేవాలయములో బోధించుచుండగా, కానుక పెట్టె యున్న చోట ఈ మాటలు చెప్పెను. ఆయన యింకను రాలేదు గనుక ఎవడును ఆయనను పట్టుకొనలేదు.

**12. యేసయ్య పాపుల చేతికి అప్పగింపబడిన గడియ:– మార్కు 14:35,41**
కొంత దూరము సాగిపోయి నేల మీద పడి, సాధ్యమైతే ఆ గడియ తన యొద్ద నుండి తొలగిపోవలెనని ప్రార్థించుచు ఆయన మూడవసారి వచ్చి– మీరిక నిద్రపోయి అలసట తీర్చుకొనుడి. ఇక చాలును, గడియ వచ్చినది; ఇదిగో మనుష్య కుమారుడు పాపుల చేతికి అప్పగింపబడుచున్నాడు.

**13. యేసయ్యను శిష్యులందరు ఒంటరిగా విడిచిపెట్టు గడియ:– యోహా 16:32**
యిదిగో మీలో ప్రతివాడును ఎవని యింటికి వాడు చెదరిపోయి నన్ను ఒంటరిగా విడిచిపెట్టు గడియ వచ్చుచున్నది, వచ్చేయున్నది; అయితే తండ్రి నాతో ఉన్నాడు గనుక నేను ఒంటరిగా లేను.

**14. యేసయ్య ప్రాణము పెట్టవలసిన గడియ:- యోహా 12:27**

ఇప్పుడు నా ప్రాణము కలవరపడుచున్నది; నేనేమందును?- తండ్రీ, యీ గడియ తటస్థింపకుండ నన్ను తప్పించుము. అయినను ఇందుకోసరమే నేను ఈ గడియకు వచ్చితిని.

**15. మనుష్య కుమారుడు మహిమ పొందవలసిన గడియ:- యోహా 12:23**

అందుకు యేసు వారితో ఇట్లనెను- మనుష్య కుమారుడు మహిమ పొందవలసిన గడియ వచ్చియున్నది.

**16. యేసయ్య తండ్రి యొద్దకు వెళ్లవలసిన గడియ:- యోహా 13:1**

తాను ఈ లోకము నుండి తండ్రి యొద్దకు వెళ్లవలసిన గడియ వచ్చెనని యేసు పస్కా పండుగకు ముందే యెరిగిన వాడై, లోకములో నున్న తన వారిని ప్రేమించి, వారిని అంతము వరకు ప్రేమించెను.

**17. సౌలు (పౌలు) దృష్టి పొందిన గడియ:- అపొ.కా 22:13**

సౌలా! సహోదరా, దృష్టి పొందుమని నాతో చెప్పగా ఆ గడియలోనే నేను దృష్టి పొంది అతని చూచితిని.

**18. చెరసాల నాయకుడు పౌలు సీలల గాయములు కడిగిన గడియ:- అపొ.కా 16:33**

రాత్రి ఆ గడియలోనే అతడు వారిని తీసికొనివచ్చి, వారి గాయములు కడిగెను; వెంటనే అతడును అతని ఇంటి వారందరును బాప్తిస్మము పొందిరి.

**19. విశ్వాసులు అప్పగింపబడినప్పుడు పరిశుద్ధాత్ముడు సహాయము చేయు గడియ:- మత్త 10:19**

వారు మిమ్మును అప్పగించునప్పుడు- ఏలాగు మాటడుదుము? ఏమి చెప్పుదుము? అని చింతింపకుడి; మీరేమి చెప్పవలెనో అది ఆ గడియలోనే మీకనుగ్రహింపబడును.

**మార్కు 13:11** వారు మిమ్మును అప్పగించుటకు కొనిపోయినప్పుడు మీరు- ఏమి చెప్పుదుమా అని ముందుగా చింతింపకుడి, ఆ గడియలోనే మీకేది ఇయ్యబడునో అదే చెప్పుడి; చెప్పువాడు పరిశుద్ధాత్మయే గాని మీరు కారు.

**లూకా 12:12** మీరేమి చెప్పవలసినదియు పరిశుద్ధాత్మ ఆ గడియలోనే మీకు నేర్పుననెను.

**20. మృతులు దేవుని కుమారుని శబ్దము విను గడియ:- యోహా 5:25**

మృతులు దేవుని కుమారుని శబ్దము విను గడియ వచ్చుచున్నది. ఇప్పుడే వచ్చియున్నది, దానిని వినువారు జీవింతురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

**21. కడవరి గడియ:- 1యోహా 2:18**

చిన్న పిల్లలారా, యిది కడవరి గడియ. క్రీస్తు విరోధి వచ్చునని వింటిరి గదా ఇప్పుడును అనేకులైన క్రీస్తు విరోధులు బయలుదేరియున్నారు; ఇది కడవరి గడియ అని దీని చేత తెలిసికొనుచున్నాము.

**22. దేవుడు తీర్పు తీర్చు గడియ:- ప్రక 14:7**

అతడు మీరు దేవునికి భయపడి ఆయనను మహిమపరచుడి; ఆయన తీర్పు తీర్చు గడియ వచ్చెను గనుక ఆకాశమును భూమిని సముద్రమును జలధారలను కలుగజేసిన వానికే నమస్కారము చేయుడి అని గొప్ప స్వరముతో చెప్పెను.

**23. బబులోను మహాపట్టణమునకు తీర్పు తీర్చు గడియ:- ప్రక 18:10**

దాని విషయమై రొమ్ము కొట్టుకొనుచు ఏడ్చుచు - అయ్యో అయ్యో బబులోను మహాపట్టణమా, బలమైన పట్టణమా, ఒక్క గడియలోనే నీకు తీర్పు వచ్చెను గదా అని చెప్పుకొందురు.

**24. బబులోను మహాపట్టణము పాడైపోయిన గడియ:- ప్రక 18:16**

అయ్యో, అయ్యో సన్నపునార బట్టలను ధూమ్ర రక్త వర్ణపు వస్త్రములను దరించుకొని, బంగారుతోను, రత్నములతోను, ముత్యములతోను, అలకరింపబడిన మహా పట్టణమా, యింత ఐశ్వర్యము ఒక్క గడియలోనే పాడైపోయెనే అని చెప్పుకొనుచు, దాని బాధను చూచి భయక్రాంతులై దూరముగా నిలుచుందురు.

**హెచ్చరిక:-**

**యేసయ్య రెండవ రాకడ గడియ:- మత్త 25:13**

ఆ దినమైనను గడియయైనను మీకు తెలియదు గనుక మెలకువగా ఉండుడి.

Heart stroke వచ్చిన వ్యక్తి strokeవచ్చిన సమయము మొదలుకొని 1 గంటలోపు హాస్పిటల్‌కు వెళ్లి Treatment తీసుకోవాలి. 1 గంట దాటితే సమస్య చాలా తీవ్రమైతుంది. కొన్ని పరిస్థితులు చేజారిపోయే అవకాశము కూడా ఉంది. ఆ 1 గంట సమయాన్ని " Golden hour " అని వైద్య పరిభాషలో పిలుస్తారు. అలాగే యేసయ్య రెండవ రాకడ గడియ ఎప్పుడో తెలియదు. సూచనలు నెరవేరుతున్నాయి. నేడో, రేపో యేసయ్య రానున్నాడు. ఈ వాక్యము నువ్వు చదువుతున్న సమయమే నీ ఆత్మను కాపాడుకొని పరలోకానికి వెళ్లటానికి దేవుడు నీకిచ్చిన మంచి సమయం. " The Golden hour " అని జ్ఞాపకము చేస్తున్నాను. ఇదే అనుకూల సమయము ఇదే రక్షణ దినము యేసయ్య రాకడ గడియకు సిద్దపడుదాం. అట్టి కృప ఆత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించును గాక. ఆమేన్...